క్లుప్తంగా

పోలీస్‌స్టేషన్‌లో మొక్కలు నాటాలి



మొక్కకు నీళ్లు పోస్తున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో మంగళవారం సాయంత్రం మెట్‌పల్లి డీఎస్పీ రవీంద్రరెడ్డి, సీఐ లక్ష్మీనారాయణ మొక్కలు నాటారు. ఈ మేరకు డీఎస్పీ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ ఆవరణలో పచ్చదనం కనిపించేలా మొక్కలు నాటాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎస్సై ఉమసాగర్, ఏఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగిజావ పంపిణీ



రాగిజావ పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

గొల్లపల్లి: మండలంలోని శ్రీరాములపల్లి హైస్కూల్‌లో విద్యార్థులకు మంగళవారం సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ సభ్యులు రాగిజావా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ల గంగారెడ్డి, హైస్కూల్ చైర్మన్ అన్నవేణి జోగయ్య, హెచ్ఎం.గంగా నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది



సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న నాగసుధారాణి

జగిత్యాలరూరల్: విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచడానికి కరాటే ఉపయోగపడుతుందని కండ్లపల్లి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ నాగ సుధారాణి అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో డిసెంబర్ 24న నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జి.వినయ్, ఎం.సిగంద ప్రియ, ఎ.హర్షిత అత్యంత ప్రతిభ కనబర్చగా మంగళవారం వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేసి అభినందించారు. పీడీ వినిత్‌కుమార్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కొత్త క్యాలెండర్‌ను మంగళవారం ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. విద్యార్థుల ఫొటోలతో కూడిన క్యాలెండర్లు తయారు చేయించినట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ప్రణాళికతో కూడిన చదువుకు క్యాలెండర్ దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గడీల గంగప్రసాద్, ఎస్ఎంసీ చైర్మన్ ప్రసాద్, వార్డు సభ్యులు పాలెపు రాజేశ్, జలందర్, సాగర్, హెచ్ఎం వేముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు విజయ్, నరేశ్ పాల్గొన్నారు.

'వారాహి' పూజ ఇప్పట్లో లేదు

కొండగట్టు: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ కొత్త వాహనం వారాహికి కొండగట్టు శ్రీఆంజనేయస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజ ఇప్పట్లో లేదని, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని మంగళవారం కొండమీదకు వచ్చిన జనసేన నాయకులు తెలిపారు. స్వామివారి దర్శించుకున్న అనంతరం మాట్లాడారు. వాహన పూజ ఎప్పుడు వచ్చేది పార్టీ కార్యాలయం నుంచి నేమూరి శంకర్‌గౌడ్ ఆదేశాల మేరకు అధికారికంగా తెలుపుతామని పేర్కొన్నారు. పార్టీ జిల్లా కార్యనిర్వాహకుడు బెక్కం జనార్ధన్, హుస్నాబాద్ నాయకులు ఉదయ్‌కుమార్‌రెడ్డి, ప్రభాకర్, రాం పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో దళితులకు న్యాయం

ధర్మపురి: సీఎం కేసీఆర్ పాలనలో దళితులకు అన్నివిధాలుగా న్యాయం జరుగుతోందని నియోజకవర్గ నేతకాని కుల సంఘం నేతలు సర్పంచ్ దుర్గం శ్రీనివాస్, రంగుల కాంతయ్య అన్నారు. నేతకాని కులస్తులను అన్నివిధాలుగా ఆదుకుంటామని కేసీఆర్ ప్రకటించడంతో మంగళవారం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. నియోజకవర్గంలోని ధర్మపురి, బుగ్గారం, వెల్గటూర్, ధర్మారం,గొల్లపల్లి మండలాలకు చెందిన నాయకులున్నారు.

రేషన్ కోసం తప్పని తిప్పలు

- నూతన గ్రామపంచాయతీలకు మంజూరు కాని వైనం
- పాత రేషన్ దుకాణాల నుంచే సరుకులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి



ఒడ్డెలింగాపూర్‌లో రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న డీలర్

రాయికల్: నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది. కానీ నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీల్లో చౌకధరల దుకాణాలను ఏర్పాటు చేయకపోవడంతో అనుబంధ గ్రామాల్లోకి వెళ్లి రేషన్ సరుకులను తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. రేషన్ సరుకుల కోసం 2 నుంచి 3 కి.మీ దూరంలో ఉన్న పాత రేషన్ దుకాణాలకు వెళ్లి సరుకులు తీసుకోవాలంటే ప్రైవేటు వాహనాలను ఆశ్రయించక తప్పడం లేదు. దీంతో ప్రభుత్వం అందజేసే ఉచిత బియ్యం తీసుకునేందుకు ప్రైవేటు వాహనాల్లో వెళ్లి రేషన్ సరుకులు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో ఇదీ దుస్థితి..

రాయికల్ మండలంలో గతంలో 27 గ్రామపంచాయతీలు ఉండగా ప్రస్తుతం 32 గ్రామపంచాయతీలకు చేరింది. నూతనంగా కుర్మపల్లి గ్రామస్తులు అల్లీపూర్‌కు, ఆల్యానాయక్‌తండా, మంక్యానాయక్ తండావాసులు ఒడ్డెలింగాపూర్‌లోకి, కైరిగూడెం, ఆల్యానాయక్‌తండాకు చెందిన వారు తాట్లవాయి గ్రామంలోకి వెళ్లి రేషన్ సరుకులు తీసుకువచ్చుకునే పరిస్థితి నెలకొంది. నూతన గ్రామపంచాయతీల్లో రేషన్ దుకాణాలను ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో అనుబంధ గ్రామాలకు వెళ్లి తీసుకురావడం ఇబ్బందికరంగా మారిందని వాపోతున్నారు. తమకు వచ్చే రేషన్ సరుకుల కంటే ప్రైవేటు వాహనాలకు పెట్టే ఖర్చుల ద్వారా ప్రయాణ చార్జీలు ఎక్కువ అవుతున్నాయని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలి



నూతనంగా ఏర్పడిన ప్రతి గ్రామంలో రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలి. ప్రతినెలా సరుకుల కోసం అనుబంధ గ్రామాలకు వెళ్లాలంటే గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు వాహనాల్లో వెళ్లాల్సి వస్తోంది. దీంతో ఆర్థిక భారం పడుతోంది. – మ్యాకల సుమలత, సర్పంచ్, కుర్మపెల్లి

ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు



రాయికల్ మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలు గతంలో ఏయే గ్రామాల్లో రేషన్ సరుకులు తీసుకున్నారో అక్కడే యథావిధిగా సరుకులు తీసుకుంటున్నారు. ప్రభుత్వం నూతన రేషన్ దుకాణాలపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. – అనిల్, తహసీల్దార్

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



రాయికల్: నివాళి అర్పిస్తున్న గ్రామ నాయకులు



కోరుట్ల: నివాళి అర్పిస్తున్న మహిళలు



మల్లాపూర్: ఒబులాపూర్ ప్రభుత్వ పాఠశాలలో..



పెగడపల్లి: కేజీబీవీ స్కూల్‌లో నివాళి



కథలాపూర్: అంబారిపేట ప్రభుత్వ పాఠశాలలో..

కోరుట్ల/రాయికల్/కథలాపూర్/మేడిపెల్లి/పెగడపల్లి/మల్లాపూర్/జగిత్యాలరూరల్(సారంగాపూర్)/కొడిమ్యాల/మెట్‌పల్లి/ఇబ్రహీంపట్నం: ప్రముఖ రచయిత్రి, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని మంగళవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గ్రామాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో ఆమె అందించిన సేవలను కొనియాడుతూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

సింగిల్‌రోడ్డు.. డబుల్‌రోడ్డుగా మారేదెన్నడు?



మల్యాల శివారులోని సింగిల్ రోడ్డు

మల్యాల: మండల కేంద్రం నుంచి తాటిపల్లి గ్రామానికి వెళ్లే దారిలో మల్యాల గ్రామ శివారులోని సుమారు 400మీటర్ల సింగిల్ రోడ్డుతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. మల్యాల అడ్డరోడ్డు నుంచి తాటిపల్లి గ్రామం వరకు సుమారు 6కిలోమీటర్ల మేరకు డబుల్ రోడ్డు వేయగా, సాంకేతిక కారణాలు చూపుతూ దశాబ్దకాలంగా సింగిల్ రోడ్డును డబుల్‌రోడ్డుగా చేయడం లేదు. మల్యాల గ్రామ శివారులోని రెండు మర్రి చెట్ల నుంచి సుమారు 400మీటర్లు డంపింగ్ యార్డు వరకు సింగిల్‌రోడ్డుతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. డబుల్‌రోడ్డు వేయాలని వాహనదారులు కోరుతున్నారు.

పీహెచ్‌సీకి జాతీయ అవార్డు రావడం గర్వకారణం



డాక్టర్‌ను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

మల్లాపూర్: మల్లాపూర్ పీహెచ్‌సీకి జాతీయ అవార్డు రావడం గర్వకారణమని నాయీబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు పెండం శంకర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేశ్‌ను నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులతో కలిసి సన్మానించారు. సంఘం మండల మాజీ అధ్యక్షుడు రాచకొండ నర్సయ్య, మంగళారపు ఆనంద్, మండల ఉపాధ్యక్షుడు వెంకట్, కోశాధికారి ఓల్లాజి నరేశ్, పట్టణ అధ్యక్షుడు ముత్యాల నర్సయ్య, సభ్యులు ఓల్లాజి హరీశ్, పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, ఇందిర, ల్యాబ్ టెక్నీషియన్ ఉమాదేవి, స్టాఫ్‌నర్సు సుమ, ఏఎన్ఎం అంజలి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦రేపు మండల సర్వసభ్య సమావేశం

రాయికల్: మండల పరిషత్ కార్యాలయంలో 5వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ లావణ్య సంధ్యారాణి మంగళవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

✦విధుల్లో చేరిన వైద్యాధికారులు

కథలాపూర్: మండలంలో కథలాపూర్, అంబారిపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు కొత్త వైద్యాధికారులను నియమించగా మంగళవారం విధుల్లో చేరారు. కథలాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారిగా సింధూజ, అంబారిపేట పీహెచ్‌సీ వైద్యాధికారిగా రచన బాధ్యత చేపట్టారు.

✦నాయీబ్రాహ్మణ సంఘం కార్యవర్గం

మెట్‌పల్లి: పట్టణ నాయీబ్రాహ్మణ సహకార సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పసునూరి రాజారాం, ఉపాధ్యక్షుడిగా తంగళ్లపెల్లి రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా చింతకుంట లింగం, కోశాధికారిగా నడ్పి సాయన్న, సహాయ కార్యదర్శిగా పగడాల వేణు, ముఖ్య సలహాదారుగా తంగళ్లపల్లి సత్యనారాయణను ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించారు.

✦నూతన నియామకం

పెగడపల్లి: బీజేపీ మండల కార్యదర్శిగా ఎనగందుల శ్రీనివాస్ నియామకమయ్యారు. ఈ మేరకు శ్రీనివాస్‌ను నియమిస్తూ మంగళవారం నియామక పత్రం అందించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు కొమురెల్లి తెలిపారు.

✦అధికారులకు సన్మానం

మల్లాపూర్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం హుస్సేన్‌నగర్ సర్పంచ్ సయ్యద్ హైదర్ గ్రామస్తులతో కలిసి తహసీల్దార్ తోట రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ శ్రావణిని సన్మానించారు. ఆర్ఐలు విశ్వనాథ్, రాజేశ్, సీనియర్ అసిస్టెంట్ మహిపాల్ పాల్గొన్నారు.

✦ఆర్టీసీ డిపో నిర్వహణపై నిర్లక్ష్యం తగదు

మెట్‌పల్లి: పట్టణంలోని ఆర్టీసీ డిపో నిర్వహణపై నిర్లక్ష్యం తగదని కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి కరం మంగళవారం అన్నారు. గతంలో లాభాల్లో ఉన్న డిపో.. అధికారుల నిర్లక్ష్యంతో ప్రస్తుతం నష్టాల బాటలో నడుస్తోందని ఆరోపించారు. మూసివేయించే కుట్రలో భాగంగానే డిపోను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. బస్సుల సంఖ్యను తగ్గించడంతో పాటు 20నెలలుగా మేనేజర్‌ను నియమించడం లేదన్నారు. పలు గ్రామాలకు చెందిన ప్రజలు బస్సుల్లో మెట్‌పల్లికి వస్తుంటారని, బస్సుల సంఖ్య తగ్గించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు డిపోను బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, లేకుంటే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు.

రిజర్వేషన్ల ప్రాతిపదికన డబుల్‌బెడ్రూం ఇల్లు ఇవ్వాలి



వినతిపత్రం సమర్పిస్తున్న బీజేపీ నాయకులు

జగిత్యాలజోన్: పట్టణానికి సంబంధించిన డబుల్‌బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో రిజర్వేషన్లు పాటించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ జిల్లా నాయకుడు పన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్నివార్డులకు సమాన ప్రాతిపదికన ఇళ్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి, పట్టణ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్, కౌన్సిలర్లు గుర్రం రాము, పులి రమ, నాయకులు పులి శ్రీధర్, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

స్త్రీ విద్యతో దేశాభివృద్ధి సాధ్యం

గొల్లపెల్లి: స్త్రీ విద్యతో దేశాభివృద్ధి సాధ్యమవుతుందని భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేశ్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంగళవారం మూఢ నమ్మకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పద్మ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దీకొండ మహేందర్, మండల అధ్యక్షుడు ముల్కల శ్రీనివాస్ పాల్గొన్నారు.


మానవత్వం చాటుకున్న కోఆప్షన్ మెంబర్



దహన సంస్కారాలు నిర్వహిస్తున్న ముఖీద్

రాయికల్: మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన సత్తయ్య అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. కాగా కోఆప్షన్ మెంబర్ ముఖీద్ తన సొంత ఖర్చులతో మిత్రబృందం ముజాజ్, ఫయాజ్, జహంగీర్, మోహిత్, తఫిక్, ఇబ్రహీం, ఎజాజ్, రాహూఫ్, సులేమాన్, మోర వెంకటేశం, గొల్లపల్లి నరేశ్‌తో కలిసి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

అటెన్షన్ ప్లీజ్



ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

కోరుట్లరూరల్: మండలంలోని సంగెం శివారులోగల సీతారామస్వామి ఆలయం ముందు ఉన్న రెండు విద్యుత్ స్తంభాలు పై భాగంలో పూర్తిగా పగుళ్లతో విరిగి పడడానికి సిద్ధంగా ఉన్నాయి. అందులో ఒక స్తంభానికి 35 వ్యవసాయ పంపుసెట్లకు వెళ్లే విద్యుత్ లైన్ల స్విచ్‌లు అమర్చి ఉంది. స్తంభాలు విరిగక ముందే మార్చాలని రైతులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: శ్రీనివాస్, రూరల్ ఏఈ
ఫోన్ నంబర్: 94408 11477

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాలరూరల్: సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జగిత్యాలరూరల్ మండలం అంతర్గాం, పొరండ్ల, బాలపల్లి గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల వైద్యం కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తోందన్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న వారి ఖర్చులను ప్రభుత్వం సీఎం సహాయనిధి నుంచి అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతుబంధు మండల కన్వీనర్ రవీందర్‌రెడ్డి, సర్పంచులు నారాయణ, భూపతిరెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్, సౌజన్య, రెడ్డిరత్న, నాయకులు గంగారెడ్డి, రవి, మహేశ్, శేఖర్, లక్ష్మణ్, మధు, రాజేశ్, హరీశ్ పాల్గొన్నారు.

పేదప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

జగిత్యాల: సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణానికి చెందిన నర్సమ్మ అనే మహిళ అనారోగ్యంతో బాధపడగా నిమ్స్‌లో చికిత్స నిమిత్తం రూ.2.50 లక్షల ఎల్‌వోసీని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు, గోలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీని గడపగడపకూ తీసుకెళ్లాలి



సన్మానిస్తున్న ప్రేమ్‌సాగర్, రాజమ్మ

ధర్మపురి: వైఎస్సార్‌టీపీని గడపగడపకూ తీసుకెళ్లాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ పిలుపునిచ్చాడు. ఈ మేరకు ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి జాడి ప్రేమ్‌సాగర్ ఆధ్వర్యంలో ధర్మపురిలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా నియోజకవర్గ ఇన్‌చార్జిలు జాడి ప్రేమ్‌సాగర్, మోకెనపెల్లి రాజమ్మ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సత్యనారాయణను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రేమ్, తిరుపతి, రమేశ్, మమత పాల్గొన్నారు.

డబుల్‌బెడ్రూం నిర్మాణాలు పూర్తి చేయాలి



ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులు

రాయికల్: పట్టణంలో డబుల్‌బెడ్రూం ఇళ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ధర్మపురి మాట్లాడుతూ డబుల్‌బెడ్రూం నిర్మాణ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని నిర్మాణ పనులు పూర్తిచేసేలా చూసి నిరుపేదలకు గూడు కల్పించాలని డిమాండ్‌చేశారు. అనంతరం తహసీల్దార్ అనిల్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రధాన కార్యదర్శులు బోడుగం శ్రీకాంత్‌రెడ్డి, కుంబోజి రవి, ఉపాధ్యక్షుడు కదార్ల శ్రీనివాస్, కూనారపు భూమేశ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు సంజీవ్, బీసీ సెల్ అధ్యక్షుడు ఆశన్న, యువమోర్చా అధ్యక్షుడు చిలువేరి ప్రవీణ్, నాయకులు సింగని సతీశ్, కుర్మ మల్లారెడ్డి, రామకృష్ణ, సుదర్శన్, గోపి, శేఖర్, నర్సయ్య, బీమలింగం పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించాలి



మార్కింగ్ ఇస్తున్న ఉద్యాన అధికారి రాజేశ్

మల్లాపూర్: ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు గడించే అవకాశం ఉంటుందని, ఈ విషయమై రైతులకు సరైన అవగాహన కల్పించాలని మండల ఉద్యాన అధికారి రాజేశ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని గొర్రెపల్లిలో ఆయిల్‌పామ్ సాగుకై ఆయన మార్కింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి ఆయిల్‌పామ్ సాగుకు సన్నద్ధం చేయాలని సూచించారు. గొర్రెపల్లికి చెందిన బస రాజరెడ్డికి చెందిన 4 ఎకరాల వ్యవసాయ భూమిలో ఆయిల్‌సాగుకు మార్కింగ్ ఇచ్చామన్నారు. అంతర పంటలుగా నువ్వులు, మొక్కజొన్న, పసుపు, పశుగ్రాసాలు, మిరప, కూరగాయలు, పత్తి వంటి పంటలు వేసుకోవచ్చన్నారు. రైతులు వెంకట్‌రెడ్డి, మురళి, శేఖర్, లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

ఇటిక్యాలలో షుగర్ నిర్ధారణ పరీక్షలు

రాయికల్: మండలంలోని ఇటిక్యాలలో మంగళవారం క్లైనిోకేర్ ల్యాబ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద గ్రామస్తులకు ఉచితంగా షుగర్, మోడల్‌స్కూల్‌లో విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. నిర్వాహకులు కట్కం లవకుమార్, పడకంటి హరీశ్, సర్పంచ్ సామల్ల లావణ్య, ఎంపీటీసీ రాధ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.